క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరికలు



కావలి: కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అల్లూరు మండలం నార్త్ ఆములూరుకు చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఉప్పు అజయ్‌కుమార్, జనసేన ఇన్‌చార్జి గుంజి సురేష్, టీడీపీ నేతలు చల్లా శంకర్‌తో పాటు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కావలిలోని ఎమ్మెల్యే నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జువ్వలదిన్నెలో 30 టీడీపీ కుటుంబాలు..



కావలి: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే

కావలి: బోగోలు మండలం జువ్వలదిన్నెకు చెందిన టీడీపీ నేత ఇస్టాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కావలిలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే వద్దకు పార్టీ సీనియర్ నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి వెంట పెట్టుకొచ్చారు. అనంతరం వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

టీడీపీ, బీజేపీల నుంచి చేరిక



అనుమసముద్రంపేట: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండలంలోని గుడిపాడు, రంగన్నపాడు, అబ్బాసాహెబ్‌పేట, కొత్తపల్లికి చెందిన టీడీపీ, బీజేపీల నేతలు దాదాపు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో పార్టీలో చేరగా, వారందరికీ ఎమ్మెల్యే మేకపాటి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిని చూసి, ప్రజలకు అందజేస్తున్న పథకాలతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు కాటం తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వింజమూరు(ఉదయగిరి): పార్టీలో చేరిన వారితో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని గుండెమడకల ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాలు ఆదివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ఉదయగిరి మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, రియాజ్ ఆధ్వర్యంలో టీడీపీని వీడి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఏసా వెంకటేశు, సీహెచ్ మాలకొండయ్య, పి.పెంచలరావు, కె.ఆది, వై.చెన్నకేశవులు, ఏ మహేష్, సీహెచ్ రమేష్, సీహెచ్ మనోహర్, జి.బాలు, తదితరులు ఉన్నారు. వీరికి రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీం ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో యువత చేరిక



మర్రిపాడు: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మేకపాటి

మర్రిపాడు: అనంతసాగరం మండలం మంచాలపల్లికి చెందిన 120 మంది యువకులు ఆదివారం ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూపిరెడ్డి మధుసూదన్‌రెడి, రూపిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సద్దా రాజమోహన్‌రెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి


మర్రిపాడు: ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై వెంకటేశ్వర్లు అలియాస్ రామారావు (48) ఆదివారం మృతి చెందాడు. మృతుడు మర్రిపాడు సెంటర్‌లో హమాలి కూలిగా పని చేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చాక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆనం.. కాలం చెల్లిన రాజకీయం

నేతలను కొంటే.. ఓట్లెలా పడతాయ్!

- టీడీపీ ప్రలోభాలకు గురైన నేతలకు ఇక రాజకీయ సమాధే
- వైఎస్సార్‌సీపీని వీడిన వారంతా గతంలో టీడీపీలో ఉన్నవారే
- స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్న టీడీపీ అభిమానులు

ఆనం.. మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న 'కాలం చెల్లిన' నేత. ఆయన ఇప్పుడు కాలం చెల్లిపోయిన రాజకీయాలే చేస్తున్నారని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. నాయకులు.. స్థానిక ప్రజాప్రతినిధులు.. ఎమ్మెల్యే, ఎంపీ.. ఇలా మూడంచెల రాజకీయ వ్యవస్థకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కాలం చెల్లిపోయింది. ప్రజలు.. నేరుగా ముఖ్యమంత్రి అనే వ్యవస్థను సృష్టించారు. ఇక మధ్యలో నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధుల అవసరం, సిఫార్సులకు తావు లేకుండాపోయింది. బూజుపట్టిన పాతచింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తున్న ఆనం ఒట్టిపోయిన పాడి పశువుల్లాంటి లీడర్లకు ప్యాకేజీలు ఇచ్చి తన వైపు తిప్పుకున్నంత మాత్రం టీడీపీ బలం పెరుగుతుందని తనను తాను మోసం చేసుకుంటూ.. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆనం రాజకీయం బెడిసికొడుతోంది. నేతలే పోతుంటే.. టీడీపీ ఓటర్లు వైఎస్సార్‌సీపీకి వస్తున్నారు.



ఆత్మకూరు: ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన టీడీపీ తోక పట్టుకుని ఆత్మకూరు టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. గతంలో టీడీపీలో ఉండి ఆ పార్టీ గెలుపులో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయిన మండల స్థాయి నేతలు తదనంతర కాలంలో తమ రాజకీయ అవసరాల కోసం వైఎస్సార్‌సీపీ చేరారు. వారికే రూ.లక్షల్లో ప్యాకేజీలు ఇచ్చి టీడీపీలో చేర్చుకుంటున్నారు. రాజకీయ నేపథ్యం లేకపోయినా.. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ పుణ్యమా అని మేకపాటి కుటుంబం అల్పులను అందలం ఎక్కిస్తే.. ఆనం ఇచ్చిన ప్యాకేజీలకు ఆశపడి తమ రాజకీయ భవిష్యత్‌ను సమాధి చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీని వీడి పోతున్న మాజీ టీడీపీ నేతలు, రాజకీయ అల్పుల వల్ల పట్టుమని పది ఓట్లు వస్తాయా? అనేది ప్రశ్నార్థకం. వాపును చూసుకుని బలుపు అనే భ్రమలో ఉన్న టీడీపీకి మరికొద్ది రోజుల్లో వాస్తవం అర్థమవుతోంది.

ఒకరిద్దరు నేతలు పోయినా.. వేలల్లో ప్రజలు చేరుతున్నారు.

నియోజకవర్గంలో మండల స్థాయి నేతలు ఒకరిద్దరు వైఎస్సార్‌సీపీని వీడుతున్నా.. దశాబ్దాలుగా టీడీపీ అభిమానులుగా ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి 56 శాతం ఓటు బ్యాంక్ స్థిరంగా ఉంది. తాజాగా టీడీపీ, జనసేన, బీజేపీల నుంచి వేల సంఖ్యలో ఎమ్మెల్యే కార్యాలయానికి తరలివచ్చి వైఎస్సార్‌సీపీకి జైకొడుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధికి ఫిదా అవుతున్న ఇతర పార్టీలను అభిమానించిన జనం వైఎస్సార్‌సీపీకి అదనపు ఓటు బ్యాంక్‌గా మారుతుందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

ప్రలోభాలతో పోయిన వారిని ఛీకొడుతున్న జనం

నియోజకవర్గంలో ఇటీవల పలువురు ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీ ప్రలోభాలకు లోనై పార్టీని వీడుతున్నారు. అయితే అదే స్థాయిలో వారిపై ఆయా ప్రాంతాల్లో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అసలు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబాలకు చెందిన పేద, మధ్య తరగతి వ్యక్తులకు వైఎస్సార్‌సీపీ మంచి గుర్తింపు తీసుకువచ్చే విధంగా ఉన్నతమైన పదవులు కట్టబెట్టింది. ఈ పదవులతో సమాజంలో పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలోనే దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పలువురు మైనార్టీలతో పాటు గిరిజనులకు రాజకీయాల్లో సువర్ణావకాశం అందించారు. గతంలో వలంటీరుగా పని చేస్తున్న గిరిజన యువతిని ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు కౌన్సిలర్‌గా పార్టీ తరఫున అవకాశం ఇవ్వడంతో పాటు ఆమె గెలుపు బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేసి పట్టం కట్టారు. అయితే ప్రలోభాలకు లోనైన ఆమె తన భవిష్యత్‌పై మచ్చపడేలా పార్టీ మారడంతో ఆ వార్డులో ప్రజలు ఆమెను ఈసడించుకుంటున్నారు. మంగళవారం ఆ వార్డులో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పర్యటించినప్పుడు నమ్మించి మోసం చేసిన చైర్‌పర్సన్‌కు బుద్ధి వచ్చేలా తాము రానున్న ఎన్నికల్లో జగనన్నకే మద్దతుగా నిలబడతామని, స్వచ్ఛందంగా ప్రచారం చేస్తామని స్థానిక గిరిజన మహిళలు, ప్రజలు చెప్పడం చూస్తే వీరికి ప్రజల్లో ఉన్న ఆదరణ ఎంతో అర్థమవుతోంది. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వెల్డింగ్ పనులు చేసుకునే వ్యక్తి షేక్ సర్దార్‌ను 17వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలిపించి అతన్ని మైనార్టీ కోటా కింద మున్సిపల్ వైస్ చైర్మన్‌గా గౌతమ్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. దీంతో అతనికి రాకీయంగా గుర్తింపు వచ్చింది. టీడీపీ డబ్బులకు అమ్ముడుపోయి ఆ పార్టీలో చేరాడు. దీంతో ఆ వార్డులో అతనిని చీదరించుకుంటున్నారు. అయితే అదే వార్డు నుంచి రెండు రోజుల క్రితం 170 మందికిపైగా మైనార్టీలు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరడం విశేషం. ఇలా చోటామోటా నాయకులు వైఎస్సార్‌సీపీ ఇచ్చిన అపూర్వ అవకాశాలను కాలదన్నుకుని టీడీపీ ప్రలోఅమ్ముడుపోతున్నా ప్రజలు మాత్రం జగనన్న పక్షానే నిలుస్తున్నారనడానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ నేతల పర్యటనలో ప్రజల స్పందనతో అర్థమవుతోంది.

లాజిక్ మిస్సింగ్..

వైఎస్సార్‌సీపీ వీడిన టీడీపీ మాజీలు ఎన్నికల్లో ప్రభావితం చేయిగలిగి ఉంటే.. గత రెండు దఫాల ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో టీడీపీ ఎందుకు ఘోరంగా ఓటమి పాలైంది. ప్రజలందరూ స్థిరంగా వైఎస్సార్‌సీపీ పక్షాన ఉన్నారని ఆ ఎన్నికల నిరూపితమయ్యాయి. ఇంత చిన్న లాజిక్ మిస్ అయిన ఆనం ఇంకా 'ఇంకా కాలం చెలిన రాజకీయాలు చేస్తున్నారంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

పేదరికానికి అండగా విద్య, వైద్యం

- జగనన్న ప్రభుత్వంలో గడప వద్దకే సంక్షేమం
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



వృద్ధురాలికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సోమశిల: పేదలకు విద్య, వైద్యం సంతృప్తిగా అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని, సంక్షేమ పథకాలన్నీ గడప వద్దకే అందించిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మండలంలోని యాకర్లపాడు, ఎగువపల్లి, గుడిగుంట, చిలకలమర్రి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. గడిచిన 58 నెలల కాలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను వివరించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రచార రథంపై నుంచి ప్రజలనుద్దేశించి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఈ పంచాయతీకి కేవలం రూ.43 లక్షల సంక్షేమాన్ని అందిస్తే, మన జగనన్న ప్రభుత్వంలో సుమారు రూ.8 కోట్ల సంక్షేమాన్ని అందించామన్నారు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించామని వివరించారు. ఒక్క గుడిగుంట పంచాయతీలోనే 245 మంది రైతులకు 502 ఎకరాల్లో సమస్య పరిష్కారం కావడంతో వారికి శాశ్వత ఆస్తి లభించిందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు కోరిన విధంగా మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ భవనం, సిమెంట్ రోడ్డు, నూతన లైబ్రరీ తదితరాలన్నింటిని పూర్తి చేస్తామన్నారు. మన ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను అందజేస్తుంటే.. చంద్రబాబు సీఎం అయితే ఈ వ్యవస్థలను రద్దు చేస్తామంటున్నారన్నారు. ఆయన కుమారుడు లోకేశ్ ఏకంగా పింఛన్లు సైతం తాము చెప్పిన వారికే ఇస్తామని బహిరంగంగానే ప్రకటించారని, ఇలాంటి వారికి అవకాశమిస్తే జన్మభూమి కమిటీలతో ప్రజలు మళ్లీ కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా విజయసాయిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నరసిహులు, సద్దా రవీంద్రారెడ్డి, శ్రీను, మోటపోతుల బాలకృష్ణా, ముప్పాళ్ల భాస్కర్‌రాజు, నరేంద్రరాజు, రమణయ్య, దొమ్మరాజు భరత్ రాజు, వెంకటరమణ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, రవి పాల్గొన్నారు.

నిరుద్యోగ పరిష్కారమే నా ధ్యేయం

- యువ సమ్మేళనంలో మేకపాటి అభినవ్‌రెడ్డి



యువ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే నా ప్రథమ ధ్యేయయని వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి అన్నారు. వింజమూరులోని వీఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువ సమ్మేళనం నిర్వహించారు. అభినవ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం కోసం త్వరలో 'ఉదయ్' అనే సంస్థ స్థాపించి ప్రాథమిక పెట్టుబడిగా రూ.2 కోట్లు తమ కుటుంబం జమ చేస్తుందన్నారు. తద్వారా వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి బయట ప్రాంతాల్లో వేలాదిమంది యువకులు ఉపాధి కోసం బెంగళూరు, చెన్నై వంటి ప్రదేశాల్లో ఉన్నారని, వారిని తిరిగి రప్పించడానికి ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుతామన్నారు. 'ఉదయ్' సంస్థ కోసం ప్రతి ఏడాది కూడా రూ.2 కోట్లకు సమకూర్చడం జరుగుతుందన్నారు. భౌగోళికంగా ఉదయగిరి నియోజకవర్గం నాలుగు జాతీయ రహదారుల మధ్యలో ఉన్నందున అతి త్వరలోనే ఈ ప్రాంతానికి ఎక్కువ సంఖ్యలో పరిశ్రమలు వస్తాయన్నారు. దీంతో జిల్లాలోనే ఉదయగిరి అతి వేగంగా అభివృద్ధి చెందే అవకాశముందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 14 వేల మంది మొదటి సారి ఓటు వేసే యువత ఉందని, మీ భవిష్యత్ కోసం మీరందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతిచ్చి మీ ఓటు వేయడమే కాకుండా మీ మిత్రులు, బంధువులతో ఓట్లు వేయించి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలని కోరారు. అంతకుముందు వింజమూరులోని చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి వీఆర్ ఫంక్షన్ హాలు వరకు వైఎస్సార్‌సీపీ మద్దతుగా వందలాది మంది యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి జి.రాజశేఖర్‌రెడ్డి, కామెడీ యాక్టర్ రింగ్ రియాజ్, మాజీ ఎంపీపీ గణపం కిరణ్, గీతా ఆనంద్, నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనరు బి.గంగిరెడ్డి, వింజమూరు మండల సోషల్ మీడియా కన్వీనరు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలను అడ్డంపెట్టుకుని నీచరాజకీయాలా?



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: ఎన్నికల్లో గెలిచే సత్తాలేక.. ఎస్సీ, ఎస్టీలను అడ్డం పెట్టుకుని నీచ రాకీయాలు చేయడానికి టీడీపీ నేతలకు సిగ్గుండాలని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఈ వర్గాలను టీడీపీ అధినేత నుంచి ఎమ్మెల్యేలు, స్థానిక నేతల వరకు దూషించి, అవమానించారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో వీరికి ఏ మాత్రం రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పట్టణంలోని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆదివారం మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, పలువురు నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి దళితులు అంటే గౌరవం లేదని టీడీపీ నేత కన్నబాబు మాట్లాడాన్ని ఖండించారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి ఏ నాడు దళితులను అగౌరవ పరచలేదని, మేకపాటి కుటుంబం వారిని ఆదరణతో చూడడంతో పాటు రాజకీయంగా మెరుగైన అవకాశాలు కల్పించిన చరిత్ర వారిదన్నారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఉదంతమే ఇందుకు ఉదాహరణ అన్నారు. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తనను దూషించారంటూ ఆయనపై కేసు పెట్టేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. ఆమె టీడీపీకి అమ్ముడుపోయి రాజమోహన్‌రెడ్డిని నిందించడం సరికాదన్నారు. కన్నబాబు తాను టీడీపీ ఇన్‌చార్జిగా రూ.వంద కోట్లతో అభివృద్ధి చేశానని చెబుతున్నారని, ఏ మండలంలో చేశారో ఒక్క పనినైనా వివరించగలరా అని ప్రశ్నించారు. ఏడీఎఫ్ ద్వారా సొంత నిధులను కూడా వెచ్చించి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మించారని, పలు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశారన్నారు. ఇది కన్నబాబుకు కనినించదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షురాలు ప్రమీల, మహిమలూరు సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ పెంచలరావు, నువ్వూరుపాడు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నేడు నాగసముద్రంలో విజయసంకల్పయాత్ర

కలిగిరి: మండలంలోని నాగసముద్రం, వీర్నకొల్లు పంచాయతీల్లో సోమవారం సాయంత్రం 3 గంటల నుంచి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్ర జరుగుతుందని జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి ఆదివారం తెలిపారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు సీసీ కెమెరాలు



వాహనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఈ సీసీ కెమెరాలను స్థానిక ఆర్వో కార్యాలయంతో పాటు నెల్లూరు, విజయవాడలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూములకు అనుసంధానం చేశారు. వాహనాల తనిఖీల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదనే ఆలోచనతో ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 78 వాహనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, అందులో ఉదయగిరిలో 9 వాహనాలున్నాయి. చెక్ పోస్టుల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

పచ్చమీడియా డైరెక్షన్.. కన్నబాబు యాక్షన్

- అబద్ధాలు చెప్పలేక నీళ్లు నమిలిన దళిత సర్పంచ్‌లు



దళిత సర్పంచ్‌లను పక్కన కూర్చొబెట్టుకుని మాట్లాడుతున్న కన్నబాబు

ఆత్మకూరురూరల్: ప్రజాక్షేత్రంలో బలంలేని టీడీపీ అడ్డదారులు తొక్కుతోంది. ఎస్సీ, ఎస్టీలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను చేస్తే.. వారికి ప్యాకేజీలు ఇచ్చి టీడీపీలో చేర్చుకుని వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం చేసే ప్రయత్నంలో ఆకాశంపైకి ఉమ్ము వేసి.. ముఖం తుడుచుకుంటున్నారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు కన్నబాబు ఆదివారం మండలంలోని కరటంపాడులో విలేకరుల సమావేశం పెట్టి కుల రాజకీయ చేయాలని చేసిన ప్రయత్నంలో అడ్డంగా బుక్కయ్యారు. ఇతర మీడియా సాక్షిగా పచ్చమీడియా డైరెక్షన్ చేస్తుంటే.. కన్నబాబు యాక్షన్ అంటూ చెప్పి.. దళిత సర్పంచ్‌లతో అబద్ధాలు చెప్పించే ప్రయత్నం చేశారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ పెద ఓబులేసు, ఆత్మకూరు మండలం కరటంపాడు సర్పంచ్ రేవతిని చేరో వైపు కూర్చొబెట్టుకున్న కన్నబాబు దళిత ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ నాయకులు విలువనివ్వడం లేదంటూ ఆరోపణలు గుప్పించారు. బ్రాహ్మణపల్లి సర్పంచ్ పెద ఓబులేసును మాట్లాడమని చెప్పగా, అతను అబద్ధాలు చెప్పలేక ముక్తసరిగా రెండు మాటలు మాట్లాడి మిన్నకుండిపోయారు. ఆయన ఎలా మాట్లాడాలో అక్కడున్న ఈటీవీ పచ్చమీడియా ప్రతినిధులు బాహాటంగానే సూచనలు చేయడం మీడియా ప్రతినిధులు విస్తుపోయారు. కరటంపాడు సర్పంచ్ రేవతి తాను దళిత సర్పంచ్‌గా సొంత నిధులతో పంచాయతీ అభివృద్ధి చేయిస్తున్నానంటూ చెప్పుకొచ్చారు. అయితే ఆ గ్రామంలో చేసే పనులన్నీ ఒక ట్రస్ట్ ద్వారా జరుగుతున్నాయని ప్రస్తావించగా, అవి నిజమేనంటూ గుటకలు మింగి కూర్చొండిపోయారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమం.. వైఎస్సార్‌సీపీ లక్ష్యం



రాజగోపాల్‌రెడ్డిని గుర్రంపై ఊరేగింపుగా తీసుకెళ్తున్న కార్యకర్తలు

కొండాపురం: ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సాయిపేట పంచాయతీలో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు, ఆయన కుమారుడు అభినవ్‌రెడ్డికి అడుగడుగునా నీరాజనాలు పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గుర్రంపై ఇద్దరిని ఊరేగించారు. జేసీబీల సాయంతో పూలవర్షం కురిపించారు. అనంతరం గుర్రంపై గ్రామంలో ఊరేగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లుగా నవరత్నాలు పథకాలను 99 శాతం నెరవేర్చారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేద ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్ధం సభల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. చంద్రబాబు అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకొచ్చి ఒక్క పని కూడా చేయలేదన్నారు. మళ్లీ సూపర్ సిక్స్ అని ప్రజలను మోసం చేసేందుకు ముందుకొచ్చారన్నారు. అలాంటి నాయకుడిని ఎన్నుకుంటే కష్టాలు తప్పవన్నారు. ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల తర్వాత అమెరికాకు, టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విదేశాల్లో వ్యాపారాలు చేసుకునేందుకు వెళ్లిపోతారన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోనే నివాసముంటానని, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉండే వ్యక్తి అని ఇద్దరినీ ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపిస్తే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గతంలో కూడా ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమిలి రవీంద్ర, గుడవళ్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ వెంకట్రావు, ఎంపీటీసీలు ఉన్నం గోవిందమ్మ, కోనేటి ఉమామహేశ్వరి, జేసీఎస్ కన్వీనర్ నరసింహరావు, మాజీ మండల కన్వీనర్ చిమిలి రాజేంద్రప్రసాద్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నం నరసింహులు, ఉన్నం నవీన్, బాసం మాలకొండయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, సోమినేని రాజేంద్రప్రసాద్, కోనేటి అంకబాబు, మేడం బలరామిరెడ్డి, మాధవరెడ్డి, మన్నం వెంకటసుబ్బయ్య, ఎడ్లపల్లి వెంకటరమణయ్య, ఎరజాల మాల్యాద్రి, దార్ల గోపి, విడవలపాటి మాల్యాద్రి, పరుచూరి మాల్యాద్రి, దాసరి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఎన్‌ఆర్‌ఐలు మద్దతు



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డిలకు మద్దతు ప్రకటిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

ఆత్మకూరురూరల్: వైఎస్సార్‌సీపీ పేద ప్రజల కోసం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రవాస భారతీయులు ప్రత్యేకంగా గుర్తించారని పలువురు ఎన్‌ఆర్‌ఐలు అన్నారు. ఆత్మకూరు మండలానికి చెందిన ప్రవాస భారతీయులు కొల్లి అఖిల్‌నాయుడు నేతృత్వంలో పలువురు ఎన్‌ఆర్‌ఐలు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఆయన తండ్రి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డిలను ఆదివారం కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో మేకపాటి కుటుంబం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీకి బలమైన ఓటు బ్యాంకుగా మారాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐలతో పాటుగా వివిధ మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయారు

టీడీపీ కుట్రలు బట్టబయలు

- సచివాలయంలో మద్యం వెనుక సూత్రధారులు టీడీపీ కార్యకర్తలే
- దాడులకు కొద్ది నిమిషాల ముందే సోషల్ మీడియాలో పోస్టులు

కావలి: పట్టణంలోని బుడమగుంట సచివాలయంలో సిబ్బందికి తెలియకుండా మద్యం దాచి పెట్టి.. అది వైఎస్సార్‌సీపీపైకి నెట్టేయాలని, సచివాలయ వ్యవస్థను భ్రష్టు పట్టించాలని చేసిన కుట్రలో వారికి వారే ఎరక్కపోయి.. ఇరుక్కుపోయారు. ఈ వ్యవహారంలో టీడీపీ కార్యకర్తలే సూత్రధారులనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. సచివాలయం తాళాలు తస్కరించిన టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అనుచరులు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సచివాలయంలో మద్యం దాచి పెట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీలోని కోవర్టుల ద్వారా ఈ విషయం బయటకు రావడంతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం ఉదయాన్నే అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో దాడులు నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 43 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. 'సచివాలయంలో మద్యం నిల్వలు' అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని టీడీపీ నేతలు వేసిన ప్లాన్ బెడిసికొట్టింది.

బుడమగుంట సచివాలయంలో సిబ్బంది సౌలభ్యం కోసం తాళాలను వారికి మాత్రమే తెలిసే విధంగా సచివాలయ పరిసరాల్లో ఒకచోట భద్రపరుస్తుంటారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు శనివారం ఆ తాళాలు తస్కరించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత 43 మద్యం సీసాలను ఒక బస్తాలో మూట కట్టి సచివాలయం లోపల పడేశారు. మద్యం సీసాలపైన ఉండే బార్‌కోడ్ ద్వారా కొనుగోలుదారుల వివరాలు గుర్తించే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా బార్‌కోడ్, ఇతర లేబుల్స్ కూడా తొలగించారు. ఆదివారం అధికారులకు ఫిర్యాదు చేసి సచివాలయ సిబ్బందిని, వైఎస్సార్‌సీపీని భ్రష్టు పట్టించాలని పకడ్బందీగా ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ విషయం పసిగట్టిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేయడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ బుడమగుంటకు బయలుదేరింది. ఈ విషయం తెలిసిన టీడీపీ నాయకులు ఖంగుతిన్నారు. ప్లాన్ అంతా బెడిసి కొట్టడడంతో హడావుడిగా సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసి ఎల్లో మీడియాను, తమ సోషల్ మీడియా బృందాలను అప్రమత్తం చేశారు. ఇక్కడే టీడీపీ నాయకులు అడ్డంగా ఇరుక్కుపోయారు. అధికారులు సచివాలయం తాళా లు పగులకొట్టి మద్యం సీసాలు స్వాధీనం చేసుకోకముందే సోషల్ మీడియాలో, ఎల్లో మీడియాలో 43 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో తనిఖీలకు వెళ్లిన అధికారులు కూడా అవాక్కయ్యారు. మద్యం సీసాలు దొరక్కముందే కచ్చితమైన సంఖ్యతో సహా ఎలా చెబుతున్నారంటూ ఆలోచనలో పడ్డారు. చివరకు తాళాలు పగులగొట్టి చూడగా ఎల్లో మీడియా, సోషల్ మీడియాలో టీడీపీ ముందుగానే ప్రచారం చేసినట్టుగా కచ్చితంగా 43 సీసాలు లభించారు. దీంతో అధికారులను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధిపొందేందుకు టీడీపీ నాయకులే కుట్రపూరితంగా సచివాలయంలో మద్యం ఉంచినట్లు స్పష్టమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టారు.